10-02-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - తండ్రి మీకు హద్దు మరియు అనంతముల జ్ఞానాన్ని ఇచ్చి, తర్వాత వీటి నుండి కూడా అతీతముగా ఇంటికి తీసుకువెళ్తారు, సత్య, త్రేతాయుగాలు హద్దు, ద్వాపర, కలియుగాలు అనంతము"

ప్రశ్న:- తండ్రి ద్వారా లభించిన జ్ఞానములో ఎవరు దృఢముగా ఉండగలరు?

జవాబు:- ఎవరైతే పూర్తి పవిత్రంగా అవుతారో వారు. పవిత్రముగా లేకపోతే జ్ఞానము ధారణ జరగదు. పవిత్రమైన స్వర్ణయుగ బుద్ధిలోనే మొత్తం జ్ఞానమంతా ధారణ అవుతుంది, వారే తండ్రి సమానముగా మాస్టర్ నాలెడ్జ్ ఫుల్ గా అవుతారు.

ప్రశ్న:- పురుషార్థము చేస్తూ-చేస్తూ పిల్లలైన మీకు ఏ స్థితి తయారవుతుంది?

జవాబు:- ఇప్పటివరకు ఏవైతే తప్పుడు సంకల్పాలు, వికల్పాలు కలుగుతున్నాయో అవన్నీ సమాప్తమైపోతాయి. బుద్ధియోగము ఒక్క తండ్రితో జోడింపబడుతుంది. బుద్ధి బంగారు పాత్రగా అవుతుంది. తండ్రి ఏ రత్నాలనైతే ఇస్తారో అవన్నీ ధారణ అవుతూ ఉంటాయి.

ఓం శాంతి. మధురాతి-మధురమైన ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి ప్రతిరోజు కూర్చొని అర్థం చేయిస్తారు. పిల్లలకు ఏమని అర్థం చేయించడం జరిగిందంటే - జ్ఞానము, భక్తి మరియు వైరాగ్యముతో ఈ సృష్టి చక్రము తయారుచేయబడి ఉంది. హద్దు మరియు అనంతము నుండి అతీతంగా వెళ్ళాలి. హద్దు మరియు అనంతము నుండి అతీతముగా... అని అంటారు కదా. కావున హద్దు మరియు అనంతము నుండి అతీతముగా వెళ్ళాలి అన్న జ్ఞానాన్ని బుద్ధిలో ఉంచుకోవాలి. హద్దు మరియు అనంతము నుండి అతీతము అని తండ్రి గురించి కూడా అంటారు. దీని అర్థాన్ని కూడా అర్థం చేసుకోవాలి. ఆత్మిక తండ్రి ఆత్మిక పిల్లలకు ఈ టాపిక్ పై అర్థం చేయిస్తారు - జ్ఞానము, భక్తి, ఆ తర్వాత వైరాగ్యము. జ్ఞానము అని పగలును అంటారు, అప్పుడు కొత్త ప్రపంచము ఉంటుంది. అక్కడ భక్తి ఉండదు. అది హద్దు ప్రపంచము, అక్కడ చాలా కొద్దిమంది మనుష్యులే ఉంటారు, ఆ తర్వాత మెల్ల-మెల్లగా వృద్ధి చెందుతారు. అర్ధకల్పం తర్వాత భక్తి ప్రారంభమవుతుంది. ఎప్పుడైతే జ్ఞానము అనగా పగలు ఉంటుందో, అప్పుడు సన్యాస ధర్మమేదీ ఉండదు, వైరాగ్యము ఉండదు. సన్యాసము లేక త్యాగము అక్కడ ఉండవు. ఈ విషయాలన్నీ బుద్ధిలో ఉండాలి. మెల్ల-మెల్లగా సృష్టి వృద్ధి చెందుతూ ఉంటుంది. జీవాత్మల వృద్ధి జరుగుతుంది. ఆత్మలు పరంధామం నుండి వస్తూ ఉంటారు. హద్దుతో ప్రారంభమవుతుంది, ఈ సమయంలో అనంతములో ఉంది. తండ్రి హద్దు మరియు అనంతము నుండి అతీతముగా ఉన్నారు. హద్దులో ఎంత కొద్దిమంది పిల్లలు ఉంటారు, ఆ తర్వాత సృష్టి వృద్ధి చెందుతుంది. ఇప్పుడిక దీని నుండి కూడా అతీతముగా వెళ్ళాలి. దీనిని బేహద్ (హద్దులు లేనిది) అని అంటారు. మొదట ఆత్మలు హద్దులో ఉండేవారు. సత్య-త్రేతాయుగాలలో పాత్రను అభినయించేవారు. 9 లక్షలమంది మనుష్యులు ఎక్కడ, 5-6 వందల కోట్లమంది ఎక్కడ, అనంతములోకి వెళ్ళిపోయారు. మనుష్యులు ఆకాశము ఎక్కడి వరకు ఉంది, సముద్రము ఎక్కడి వరకు ఉంది అని పరిశోధిస్తూ ఉంటారు, వీటి అంతాన్ని పొందలేరు. పైకి వెళ్ళేందుకు ఎంతగా ప్రయత్నిస్తారు. అందులో ఎంత ఇంధనము వేయాల్సి ఉంటుందంటే మళ్ళీ తిరిగి రాగలగాలి కూడా. వారు అనంతములోకి వెళ్ళలేరు, హద్దు వరకు వెళ్తారు. హద్దు, అనంతము నుండి అతీతము యొక్క రహస్యాన్ని తండ్రి మీకు అర్థం చేయిస్తారు. మొట్టమొదట కొత్త ప్రపంచములో హద్దు ఉంటుంది. చాలా కొద్దిమంది ఉంటారు. మీకు రచన యొక్క ఆదిమధ్యాంతాల జ్ఞానము ఉండాలి. ఈ జ్ఞానము ఇంకెవ్వరికీ లేదు. తండ్రి గురించి కూడా తెలియదు. ఈ రహస్యాలన్నింటినీ అర్థం చేయించేవారు తండ్రి మాత్రమే, వారు హద్దు మరియు అనంతము నుండి అతీతమైనవారు. కావున తండ్రి కూర్చొని మీకు రచన యొక్క ఆదిమధ్యాంతాల రహస్యాన్ని అర్థం చేయిస్తారు. తర్వాత తండ్రి అంటారు, పిల్లలూ, వీటి నుండి కూడా అతీతముగా వెళ్ళండి. అక్కడైతే అసలేమీ లేదు. ఇక్కడైతే అంతా ఆకాశమే ఆకాశము, జలమే జలము. ఎక్కడైతే భూమి మొదలైనవేమీ ఉండవో, దానినే హద్దు మరియు అనంతము నుండి అతీతము అని అంటారు. దాని అంతాన్ని ఎవ్వరూ పొందలేరు. అనంతము, అనంతము అని అంటారు కానీ అర్థం తెలియదు. తండ్రే అంతా అర్థం చేయిస్తారు ఎందుకంటే వారు శ్రేష్ఠమైనవారు అనగా చాలా వివేకవంతులు. అర్థం చేసుకొని, అర్థం చేసుకొని మాలలోని చాలా వివేకవంతులైన మణులుగా అయ్యారు. మనుష్యులెవ్వరూ రచయిత మరియు రచనల ఆదిమధ్యాంత రహస్యాన్ని అర్థం చేసుకోరు. తండ్రే అర్థం చేయిస్తారు. వారు అంటారు, నేను హద్దును కూడా చూస్తున్నాను, అనంతములోకి కూడా వెళ్తాను. ఇన్ని ధర్మాలు ఉన్నాయి, ఈ-ఈ విధంగా స్థాపన అవుతాయి. ఆ సత్యయుగము హద్దు సృష్టి, ఆ తర్వాత కలియుగములో

అనంతము ఉంది. ఆ తర్వాత హద్దు మరియు అనంతముకు అతీతముగా మన శాంతిధామము ఉంది, అది మధురమైన ఇల్లు. సత్యయుగము కూడా మధురమైన ఇల్లు. అక్కడ శాంతి కూడా ఉంటుంది, అలాగే రాజ్య భాగ్యము కూడా ఉంటుంది. అక్కడ సుఖము మరియు శాంతి, రెండూ ఉంటాయి. ఇంటికి వెళ్తే అక్కడ కేవలం శాంతియే ఉంటుంది, సుఖము యొక్క మాట ఉండదు. ఇప్పుడు మీరు శాంతి మరియు సుఖము, రెండింటినీ స్థాపన చేస్తున్నారు. అక్కడ అశాంతి యొక్క మాట ఉండదు. అశాంతి 5 వికారాల వలన కలుగుతుంది, ఇది ప్రపంచములో ఎవరికీ తెలియదు. అర్ధకల్పం తర్వాత మళ్ళీ రావణ రాజ్యము ఉంటుంది. వారు కల్పం ఆయువును లక్షల సంవత్సరాలు అని అంటారు. ఏమీ అర్థం చేసుకోరు, అందుకే భ్రష్టాచారులుగా, దుఃఖితులుగా, పతితులుగా ఉన్నారు. కొద్దిగా కూడా సభ్యత లేదు. దైవీ సభ్యత ఏదైతే ఉండేదో, దానికి బదులుగా అసభ్యత, ఆసురీ గుణాలు ఏర్పడ్డాయి.

ఇది అనంతమైన డ్రామా. ఇప్పుడు హద్దు, అనంతము నుండి అతీతముగా చాలా దూర, దూరాల వరకు వెళ్లారు అని అంటారు. మనుష్యులకు ఈ ఆట గురించి ఏమీ తెలియదు, అందరికన్నా ఉన్నతమైనవారు ఎవరో కూడా తెలియదు. ఉన్నతోన్నతమైనవారు భగవంతుడు, అందుకే నీవు చూపే మార్గము, నీవు ఇచ్చే గతి నీకే తెలుసు అని అంటారు. ఇప్పుడు పిల్లలైన మీరు అంతా అర్థం చేసుకున్నారు. కానీ మీలో కూడా నంబరువారుగా ఉన్నారు. తండ్రి బుద్ధి ఎంతవరకూ వెళ్తుంది అనేది తండ్రి కూర్చుని అర్థం చేయిస్తారు. హద్దు మరియు అనంతము నుండి అతీతముగా... అక్కడ ఏమీ లేదు. పిల్లలైన మీరు ఉండే స్థానము ఆ బ్రహ్మాండము, బ్రహ్మ మహాతత్వము. ఏ విధముగా ఇక్కడ ఆకాశ తత్వములో కూర్చుని ఉన్నారు, ఏమీ కనిపించదు, అంతా ఆకాశమే ఆకాశము అన్నట్లు ఉంటుంది. రేడియోలో ఆకాశవాణి అని అంటారు. ఇప్పుడు ఆకాశమైతే ఎంతో విస్తారమైనది, దాని అంతాన్ని అయితే పొందలేరు. మరి దాని నుండి వచ్చే వాణిని మనుష్యులేమి అర్థం చేసుకోగలరు. ఈ ఆకాశ తత్వమేదైతే ఉందో, అందులో ఈ నోటి నుండి, నోటిలోని ఆకాశము నుండి వాణి వెలువడుతుంది, దీనిని ఆకాశవాణి అని అంటారు. వాణి నోటి నుండి (నోటిలోని ఆకాశము నుండి) వెలువడుతుంది. వాణి అనేది ముక్కు నుండి, చెవి నుండి ఏమీ వెలువడదు. కావున తండ్రి కూడా ఈ శరీరములో కూర్చుని ఈ నోటి ద్వారా పిల్లలైన మీకు అర్థం చేయిస్తారు. తండ్రి ఎటువంటివారు అనేది పిల్లలైన మీకే తెలుసు. ఏ విధముగా మనము ఆత్మలమో, అలాగే బాబా కూడా ఉన్నతోన్నతమైన ఆత్మ. అందరికీ నంబరువారుగా పాత్ర లభించి ఉంది. ఉన్నతోన్నతమైనవారు తండ్రి, ఆ తర్వాత కిందకు రండి, నంబరువారుగా ఆటలోకి అందరూ వస్తారు. కొత్త ప్రపంచములో మొట్టమొదట ఉండేది లక్ష్మీ-నారాయణులు, ఆ తర్వాత వారితోపాటు కొత్త ప్రపంచములో ఉండబోయేవారు ఉంటారు. మాలను చూడండి. పైన ఉన్న పుష్పము ఉన్నతోన్నతుడైన భగవంతుడు, ఆ తర్వాత యుగళులైన జంట పూసలు ఉంటారు. ఆ తర్వాత మాల ఎలా పెరుగుతుందో చూడండి.

ఇదంతా చదువు కదా. మొత్తం చదువు అంతా బుద్ధిలో ఉంటుంది. బీజము మరియు వృక్షము. బీజము పైన ఉంది. రచయిత అయిన తండ్రి కూర్చుని రచన ఆదిమధ్యాంత రహస్యాన్ని మీకు అర్థం చేయించారు. ఇది సృష్టి రూపీ కల్పవృక్షము, దీని ఆయువు కూడా ఖచ్చితముగా ఉంటుంది, ఇందులో ఒక్క క్షణం యొక్క తేడా కూడా రాదు. మీకు ఎంత జ్ఞానము లభించింది, ఇందులో ఎవరైతే పవిత్రముగా అవుతారో వారే దృఢముగా ఉండగలరు. లేకపోతే జ్ఞానము ధారణ అవ్వదు. పవిత్రమైన పాత్ర ఉంటే, స్వర్ణయుగ బుద్ధి ఉంటే జ్ఞానము తండ్రిలో ఉన్నట్లుగానే సహజముగా ధారణ అవుతుంది. నంబరువారుగా మాస్టర్ నాలెడ్జ్ ఫుల్ గా అవుతారు. ఈ రహస్యాన్ని తండ్రి తప్ప ఇంకెవ్వరూ అర్థం చేయించలేరు. దీనిని దేవతల నోటి నుండి వినరు, పతిత మనుష్యుల నోటి నుండి వినరు. తండ్రే వినిపిస్తారు, అది కూడా ఇప్పుడు సంగమములోనే మీరు వింటారు. తండ్రి ఒకేసారి తండ్రిగా, శిక్షకునిగా, సద్గురువుగా అవుతారు, పాత్రను అభినయిస్తారు, మళ్ళీ 5000 సంవత్సరాల తర్వాత అదే పాత్రను అభినయిస్తారు. ప్రళయమైతే జరుగదు. కావున మొట్టమొదట ఉన్నది తండ్రి, ఉన్నతోన్నతమైన శివుడు, ఆ తర్వాత జంట పూసలు అయిన ఉన్నతోన్నతమైన మహారాజు-మహారాణి. వారే ఆ తర్వాత అంతిమంలో ఆదిదేవునిగా, ఆదిదేవిగా అవుతారు. మొత్తం జ్ఞానమంతా మీ బుద్ధిలో ఉంది, కానీ నంబరువారు పురుషార్థానుసారముగా ఉంది. ఈ జ్ఞానాన్ని మీరు ఎవరికైనా వినిపిస్తే ఆశ్చర్యపోతారు. నాలెడ్జ్ ఫుల్ అయిన తండ్రి తప్ప ఈ జ్ఞానాన్ని ఇంకెవ్వరూ ఇవ్వలేరు. దీనిని ధారణ చేయడం పిల్లలకు చాలా సహజము, ఇందులో ఏ కష్టమూ లేదు కానీ స్మృతి యాత్ర ముఖ్యమైనది. బంగారు పాత్రలో రత్నాలు నిలవగలవు. ఇవి ఉన్నతోన్నతమైన రత్నాలు. ఈ బాబా రత్నాల వ్యాపారి కూడా కదా. మంచి రత్నాలు వచ్చినప్పుడు వెండి డబ్బాలో దూది వేసి, ఆ విధంగా తయారుచేసి ఉంచేవారు. తర్వాత దానిని ఎలా తెరిచి చూపించేవారంటే అది ఎంతో ఫస్ట్ క్లాస్ వస్తువు అన్నట్లు చూపించేవారు. మంచి వస్తువు మంచి పాత్రలోనే శోభిస్తుంది.

మీ ఈ చెవులు పాత్ర వంటివి, వీటి ద్వారా మీరు వింటారు, ధారణ చేస్తారు కావున ఇవి బంగారము వలె (పవిత్రముగా) ఉండాలి అనగా బుద్ధియోగము బాబాతో పూర్తిగా ఉండాలి. బుద్ధియోగము సరిగ్గా లేకపోతే ఏ విషయమూ నిలవదు. తప్పుడు సంకల్పాలు కూడా ఉత్పన్నమవ్వకూడదు. తుఫానులు ఆగిపోవాలి. పురుషార్థము చేస్తూ-చేస్తూ ఇటువంటి స్థితి ఏర్పడుతుంది. బుద్ధిని అన్ని వైపుల నుండి తొలగించి నాతో జోడిస్తూ-జోడిస్తూ పాత్ర స్వర్ణిమముగా అవుతుంది, ఇతరులకు కూడా దానాన్ని ఇస్తూ ఉండండి. భారత్ మహాదాని, భారత్ లో ధనము మొదలైనవాటిని ఎంతగానో దానం చేస్తూ ఉంటారు. ఇక్కడిది అవినాశీ జ్ఞాన రత్నాల దానము, దీనిని తండ్రి పిల్లలకు ఇస్తారు. దేహ సహితముగా దేహ సంబంధీకులు ఎవరైతే ఉన్నారో వారందరినీ వదిలి బుద్ధిని ఒక్కరితోనే జోడించాలి. మనమైతే తండ్రికి చెందినవారము, అంతే. తండ్రి లక్ష్యాన్ని-ఉద్దేశ్యాన్ని తెలియజేస్తారు. పురుషార్థము చేయడం పిల్లల పని, అప్పుడే ఉన్నత పదవిని పొందుతారు. ఏ విధమైన తప్పుడు సంకల్పాలూ ఉత్పన్నమవ్వకూడదు. తండ్రి జ్ఞానసాగరుడు. హద్దు మరియు అనంతము నుండి అతీతముగా అన్ని రహస్యాలను అర్థం చేయిస్తూ ఉంటారు. నేను హద్దు మరియు అనంతము నుండి కూడా అతీతముగా వెళ్ళిపోతాను, మీరు కూడా హద్దు మరియు అనంతము నుండి అతీతముగా వెళ్ళాలి, సంకల్పాలు మొదలైనవేమీ ఉండకూడదు. మీరు కూడా వీటికి అతీతముగా వెళ్ళిపోతారు. గృహస్థ వ్యవహారములో ఉంటూ కమలపుష్ప సమానముగా అవ్వాలి. చేతులు పని వైపు ఉండాలి, హృదయం శివబాబాకు ఇవ్వాలి. నడుస్తూ-నడుస్తూ కొంతమంది పిల్లలు పడిపోతారు, ఫెయిల్ అయిపోతారు. మీకు అంతా తెలుస్తుంది. మంచి-మంచి మహారథులను కూడా మాయ మింగేసింది. వారు ఈ రోజు లేరు. తండ్రిని వదిలి వెళ్ళి మాయ శరణును తీసుకుంటారు. చదువుకునేవారు ఉన్నతముగా ముందుకు వెళ్ళిపోతారు మరియు చదివించే టీచర్ మాయావిగా అయిపోతారు. ఏ విధంగా ద్రోహులు ఇతరుల వద్దకు వెళ్ళి శరణు తీసుకుంటారు. ఎవరు శక్తివంతులుగా ఉంటే, అటు వైపుకు వెళ్ళిపోతారు. ఎంతో శక్తివంతుడైతే ఒక్క తండ్రియేనని, వారే సర్వశక్తివంతుడు అని మీకు తెలుసు. మనల్ని ఉన్నతముగా చదివించి పూర్తిగా విశ్వానికి యజమానులుగా తయారుచేస్తారు. పురుషార్థము చేయాల్సి వచ్చేందుకు అక్కడ అప్రాప్తి అనే వస్తువేదీ ఉండదు. అక్కడ మీ వద్ద లేని వస్తువంటూ ఏదీ ఉండదు. అది కూడా నంబరువారుగా, పురుషార్థానుసారముగా పొందుతారు. అనంతమైన తండ్రి తప్ప ఇంకెవ్వరికీ ఈ విషయము తెలియదు. మీరే పూజ్యులుగా ఉండేవారు, తిరిగి మీరే పూజారులుగా అయ్యారు. ఇప్పుడు మళ్ళీ పూజ్యులుగా అయ్యేందుకు పురుషార్థము చేస్తున్నారు. ఎంతగా తండ్రి స్మృతిలో ఉంటారో అంతగా మాయ తుఫానులు సమాప్తమైపోతూ ఉంటాయి. హాతిమతాయి ఆటను చూపిస్తారు. నోటిలో నాణెం వేసుకుంటే మాయ పారిపోయేది. నాణాన్ని తీస్తే మాయ వచ్చేసేది. తండ్రి అర్థం చేయిస్తున్నారు, పిల్లలూ, స్వయాన్ని ఆత్మగా, పరస్పరంలో సోదరులుగా భావించండి. శరీరమే లేకపోతే ఇక దృష్టి ఎక్కడికి వెళ్తుంది. అంతగా కష్టపడాలి. కల్ప-కల్పము మీ పురుషార్థమే కొనసాగుతుంది. పురుషార్థముతో మీరు మీ భాగ్యాన్ని తయారుచేసుకుంటారు.

తండ్రి పిల్లలకు ముఖ్యమైన ఏ విషయాన్ని చెప్తున్నారంటే, స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రినైన నన్ను స్మృతి చేయండి. ఈ విషయాన్ని మీరే తెలుసుకోగలరు. వారు గాడ్ ఫాదర్ అని, మనమందరమూ సోదరులము అని అంటారు కానీ దానిని అర్థం చేసుకోరు. సర్వుల సద్గతిదాత రాముడేనని, అందరికీ సుఖాన్ని ఇచ్చేవారు ఒక్క తండ్రియేనని గానం కూడా చేస్తారు. రాముడిని తండ్రి అని అనరు. తండ్రీ అని ఒకటేమో శరీరధారిని, ఇంకొకటి అశరీరిని అంటారు. మొట్టమొదట అశరీరిగా ఉంటారు, ఆ తర్వాత శరీరధారిగా అవుతారు. మొదట మనం బాబాతోపాటు ఉంటాము, ఆ తర్వాత పాత్రను అభినయించేందుకు లౌకిక దేహధారి అయిన తండ్రి వద్దకు వస్తాము. ఇవన్నీ ఆత్మిక విషయాలు. ఆ లౌకిక భౌతిక చదువును ఇక మర్చిపోవాలి. చక్రమంతా బుద్ధిలో ఉంది. ఇప్పుడు ఇది సంగమయుగము, ఇప్పుడు మనము కొత్త ప్రపంచములోకి వెళ్ళాలి. పాత ప్రపంచము ఇక అంతము కానున్నది. ఇప్పుడు కొత్త ప్రపంచములోకి వెళ్ళేందుకు దైవీ గుణాలను కూడా తప్పకుండా ధారణ చేయాల్సి ఉంటుంది, పావనంగా అవ్వాల్సి ఉంటుంది. తండ్రిని కూడా తప్పకుండా స్మృతి చేయాలి మరియు పూర్తి-పూర్తిగా స్మృతి చేయాలి, తద్వారా పాపాలు అంతమవ్వాలి. తండ్రి అంటారు, నన్ను స్మృతి చేసినట్లయితే పావనంగా అవుతారు, దీనిని యోగాగ్ని అని అంటారు. బాబా ఇచ్చే శ్రీమతముపై నడవాలి. మిగిలిన ప్రపంచమంతా రావణ మతముపై నడుస్తుంది. అది వికారీ మతము. ఇది నిర్వికారీ మతము. 5 వికారాలు ఉన్నాయి కదా. మొట్టమొదటిది దేహ అహంకారము, ఆ తర్వాత కామము, క్రోధము... మనుష్యులు అహంకారాన్ని చివరిలో ఉంచుతారు. వాస్తవానికి అహంకారమనేది మొదట ఉండాలి. ఆ తర్వాతే వేరే వికారాలు వస్తాయి. తండ్రి పిల్లలైన మీకు అర్థం చేయిస్తారు, కల్ప-కల్పము అనేక సార్లు అర్థం చేయించారు. ప్రతి 5000 సంవత్సరాల తర్వాత అర్థం చేయిస్తారు. బాబా మనల్ని ఆస్తికులుగా తయారుచేస్తారని అనగా రచయిత మరియు రచనల జ్ఞానాన్ని తెలియజేస్తారని బుద్ధి ద్వారా అర్థం చేసుకుంటారు, అందుకే వారిని రచయిత అని అంటారు. నిజానికి

ఈ రచన అనాది అయినది, కానీ అర్థం చేయించేవారు ఒకరు ఉన్నారు, వారిలో మొత్తం జ్ఞానమంతా ఉంది. నిజానికి ఇది అనాదిగా రచింపబడి ఉన్న డ్రామా, దీనిని ఎవరూ తయారుచేయరు. ఆ హద్దులోని డ్రామాను షూట్ చేయడం ఎంతో సహజము. ఇదైతే పెద్ద, అనంతమైన డ్రామా. ఇది అనాదిగా షూటింగ్ చేయబడింది. తయారై-తయారుచేయబడినది. ఈ డ్రామాలో కొద్దిగా కూడా తేడా రాదు. అనంతమైన డ్రామా చక్రము నడుస్తూ ఉంటుంది. మనము తమోప్రధానం నుండి సతోప్రధానంగా, మళ్ళీ సతోప్రధానం నుండి తమోప్రధానంగా అవుతాము. పవిత్రతయే ముఖ్యమైన విషయము. పవిత్ర ప్రపంచములో ఎంత సుఖము ఉంది, పతిత ప్రపంచములో ఎంత దుఃఖము ఉంది. అర్ధకల్పం సుఖధామము, అర్ధకల్పం దుఃఖధామము. ఈ రహస్యము కూడా మీ బుద్ధిలోనే ఉంది, ఇంకెవ్వరికీ దీని గురించి తెలియదు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తప్పుడు సంకల్పాల నుండి ముక్తులుగా అయ్యేందుకు బుద్ధియోగాన్ని హద్దు-అనంతముల నుండి అతీతముగా ఇంటి వైపు జోడించి ఉంచాలి. దైహిక దృష్టిని సమాప్తము చేసేందుకు ఆత్మలైన మనము సోదరులము అన్న ఈ అభ్యాసాన్ని పక్కా చేసుకోవాలి.

2. అవినాశీ జ్ఞాన రత్నాలను దానం చేయాలి. బుద్ధిని బంగారంగా (పవిత్రముగా) తయారుచేసుకునేందుకు దానిని అన్ని వైపుల నుండి తొలగించి ఒక్క తండ్రితో జోడించాలి.

వరదానము:- స్వయాన్ని తండ్రికి అర్పించి బుద్ధి ద్వారా కూడా సరెండర్ అయ్యే డబల్ లైట్ భవ

మీ బాధ్యతలను తండ్రికి ఇచ్చి, స్వయాన్ని తండ్రికి అర్పించండి అనగా మీ భారమంతటినీ తండ్రికి ఇచ్చినట్లయితే డబల్ లైట్ గా అవుతారు. బుద్ధితో సరెండర్ అయినట్లయితే వేరే ఏ విషయము బుద్ధిలోకి రాదు. అంతా తండ్రిదే, అంతా తండ్రిలోనే ఉంది అన్నప్పుడు ఇక ఏమీ ఉండనే ఉండదు. అలా ఎప్పుడైతే ఇక ఏమీ ఉండనే ఉండదో, అప్పుడిక బుద్ధి ఎక్కడికి వెళ్తుంది. కేవలం ఒక్క తండ్రి, ఆ ఒక్కరి స్మృతి యొక్క దారి, ఈ దారి ద్వారా సహజంగా గమ్యాన్ని చేరుకుంటారు.

స్లోగన్:- చలించని సింహాసనంపై విరాజమానమై, సాక్షీ-దృష్టాగా అయి పాత్రను అభినయించేవారే శ్రేష్ఠ పాత్రధారులు.